విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం * Regd. No. H/V147

విశాలాంధ్ర

పంపుటి 25 సంచిక 210 | విజయవాడ 17-11-75 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

చదవండి!

కొత్త బాట

రాజకీయ వార పత్రిక

విడి ప్రతి 50 పైసలు

ప్రభుత్వరంగంలో వినిమయ వస్తువుల తయారీకి సన్నాహాలు

న్యూఢిల్లీ, నవంబరు 16

ప్రజలు విరివిగా ఉపయోగించే నిత్యావసర వస్తువులను ప్రభుత్వ రంగంలో ఉత్పత్తిచేసే ఎత్తకం నమూనా తయారవుతున్నది.

ఈ ఎత్తకం తయారీ బాధ్యతలను స్వీకరించిన ఎల్రిక్ ఎండర్ ప్రైవేట్ బ్యూరోను త్వరలో తన నివేదిక పూర్తిచేయవలసిందిగా కోరడమైనది ఏయే వినిమయ వస్తువుల ఉత్పత్తి పరిశ్రమలను ప్రభుత్వరంగంలోకి తీసుకోవాలో ఈ సంస్థ సూచిస్తుంది. చిన్న చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమల ప్రయోజనాలకు దెబ్బ తగలని రీతిలో ఈ నిర్ణయం చేయబడుతుంది

ప్రజా వినియోగ వస్తువుల పరిశ్రమల్లో ప్రభుత్వరంగం మూడవదారుగా క్రమంగా ప్రవేశింపవచ్చునని ప్రభుత్వం భావిస్తున్నది యిప్పటికే వినిమయ వస్తువులను తయారు చేస్తున్న ప్రభుత్వరంగ పరిశ్రమల విస్తరణ యిందులో ఒకటి. మౌలిక పదార్థాలను అనుసంధాన వస్తువులను తయారుచేస్తున్న ప్రభుత్వరంగ పరిశ్రమలే పూర్తిగా వస్తువులను తయారుచేసే అవకాశం కూడా వుంది

ప్రజలు విరివిగా వాడే వస్తువుల తయారీకి కొత్తపరిశ్రమలను నెలకొల్పడం యిందులో మూడవ అంశం పరిశ్రమలు మంత్రిత్వశాఖలు, ప్రణాళికా సంఘంతో సంప్రదించి ఈ బ్యూరో వ్యూహరచన చేస్తుంది

ఈలోపు పర్యవసరహా అల్ప ఆదాయ వర్గాల అవసరాలు తీర్చేందుకు నిర్ణీత వినియోగ వస్తువుల ఉత్పత్తుల్లో సహకార సంస్థలు లాభాస్వామ్యం స్వీకరించే విధానాన్ని పారిశ్రామికశాఖ, కార్పొరేషనూ పరిశీలిస్తున్నాయి.

రొట్టె, నూలు, ఊలుదుస్తులు, బట్టల సబ్బులు, అంట్లుతోమే పొడి ఇతర డిటర్జెంటు, పోలిథిన్ సంచులు, విద్యుత్ బల్బులు, బూట్ పీస్టులు, బూట్ బ్రెడ్ లు ఈ వస్తువులలో వున్నాయి

ఉద్యానకళ కిట్ పూర్తిగా పబ్లిక్ యుటిలిటీ రంగం పరిశ్రమలో ప్రభుత్వ ప్రైవేటు రంగ భాగస్వామి కావడం ఈ ప్రతిపాదనల్లో ఒకటి సహకార సంస్థల పేరుతో ఈ సమా వినియోగ వస్తువులను తయారుచేసే ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలతో కలిసి సహకార సంస్థలు చిన్న పరిశ్రమలు నెలకొల్పడం, మార్కెటింగ్ ఏర్పాట్లలో ప్రవేశించడం

ఈ ప్రతిపాదనను సహకార సంస్థలు హర్షించాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతోను రాష్ట్రాల లోని వినియోగ సహకార వినిమయ దారుల సమాఖ్యతోనూ జాతీయ సహకార వినిమయ దారుల సమాఖ్యతోనూ సంప్రతింపులు కొనసాగుతున్నాయి.

రొట్టె, సిమెంటు, కాగితం, సందులు వగైరా వస్తువులను ఇప్పటికే తయారు చేస్తున్న ప్రభుత్వరంగ పరిశ్రమల కార్యకలాపాలు విస్తరించడానికి వర్తమాన నీతి కొనసాగుతున్నాయి ఇప్పటికే 11 యూనిట్లను నెలకొల్పిన మోడరన్ బేకరీ మరో 4 యూనిట్లను నెలకొల్పనుంది

సిమెంటు కార్పొరేషన్ కొత్తగా ఆరు కొత్త పరిశ్రమలను నెలకొల్పనుంది ఈ పరిశ్రమల స్థాపనతో కార్పొరేషన్ ఉత్పత్తి 60 లక్షల టన్నులకు పెరుగుతుంది.

ప్రధాని పాలరాతి విగ్రహం ఆవిష్కరణ

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుచే

హైదరాబాదు, నవంబరు 16

ఇక్కడికి సమీపంలో వున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీసు అకాడమీ వద్ద ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పాలరాతి విగ్రహాన్ని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు ఆవిష్కరించారు.

కొద్ది సంవత్సరాల క్రితం భారతదేశం సందర్శించి వెళ్ళిన ఒక సోవియట్ శిల్పి ప్రధాని విగ్రహానికి రూపకల్పన చేశారు. ఆయన తన చేత శ్రీమతి గాంధీ చిత్రాలను కొన్నిటిని తీసుకువెళ్ళి, యీ పాలరాతి విగ్రహాన్ని తయారుచేసి తీసుకువచ్చి, ప్రధాని గాంధీకి బహూకరించారు.

ఇంతవరకు ప్రధాని నివాసగృహంలోనే వున్న ఆ విగ్రహాన్ని, అకాడమీ మాజీ డైరెక్టరు శ్రీ జి. కె. హనూడా కొత్తగా పైన అకాడమీకి బహూకరించారు.

ఈ సంవత్సరం ఆరంభంలోనే నేషనల్ పోలీసు అకాడమీ పూర్తయి అకాడమీ భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. శిక్షణ పూర్తిచేసిన ఐ. పి. యస్ ప్రొబేషనర్స్ మొదటి చరణ జరిపే పెరేడ్‌ను ఆమె నేడు సందర్శిస్తారు.

ప్రత్యేక లోకల్ రైళ్ళు

హైదరాబాదు, నవంబరు 15

హైదరాబాదుకు ప్రధాని రాక సందర్భంగా, అరోజున దక్షిణ మధ్య రైల్వే మూడు ప్రత్యేక లోకల్ రైళ్ళను నడుపుతుంది.

లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగే బహిరంగసభలో ప్రధాని ప్రసంగానికి అధిక సంఖ్యలో హాజరయ్యే ప్రజలను వెంట వెంటనే తీసుకువెళ్ళేందుకు సికింద్రాబాదు, హైదరాబాదు, లింగంపల్లి - హైదరాబాదు నుంచీ నాంపల్లి - హైదరాబాదుల మధ్య ప్రత్యేక రైళ్ళు నడపబడతాయి.

స్పెషల్ రైళ్ళు మాత్రమే కాకుండా, హైదరాబాదు సికింద్రాబాదు, కాచిగూడ స్టేషన్లకు వచ్చే, పోయే అన్ని పాసింజరు రైళ్ళకు నవంబరు 17న తేదీన అదనంగా రెండవ తరగతి పెట్టె తగిలించేందుకు ఏర్పాట్లు చెయ్యబడినాయి.

ఆర్థిక కార్యక్రమానికి తోడ్పాటుగా

భీమవరంలో 15 వేలమంది ప్రదర్శన

కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీ తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యాన

భీమవరం నవంబరు 16

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన అర్థిక కార్యక్రమానికి తోడ్పాటుగా కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలు యితర ప్రజాసంఘాల ఆధ్వర్యాన విన్నపాయంత్రం ఇక్కడి పెద్ద ప్రదర్శన, బహిరంగసభ జరిగాయి. ప్రదర్శనలో పేద ప్రజలు కార్మికులు అల్పసంఖ్యాక వర్గాలకుచెందినవారు దాదాపు 15 వేలమందికిపైగా పాల్గొన్నారు.

రెండుమైళ్ళ పొడవున సాగిన ఈ ప్రదర్శనకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీమండలి వెంకటకృష్ణారావు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీయుతులు వంగా సత్యనారాయణ, (శాసన సభ్యులు) ఇందుకూరి సుబ్బారాజు జిల్లా పరిషత్ చైర్మన్ ఇన్‌చార్జి శ్రీ తాడేపల్లి, ముసలయ్య తదితరులు నాయకత్వం వహించారు.

ప్రదర్శన అనంతరం జరిగిన బహిరంగ సభకు శాసనమండలి సభ్యులు శ్రీ ఎర్రనారాయణస్వామి పెనర్జీ అధ్యక్షత వహించారు. మొదట శ్రీ ఎన్. ఎడ్మనాథం పలికిన అతిథి స్వాగతం చెప్పారు.

సభలో శ్రీయుతులు మునసయ్య, వంకా సత్యనారాయణ, ఇందుకూరి సుబ్బారాజు, కుదుపేటి సత్యనారాయణమూర్తి తదితరులు ప్రసంగించారు. శ్రీ సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

సైప్రస్‌పై ఐరాసలో రాజీ తీర్మానం

ఐరాస, నవంబరు 16

సైప్రస్ సమస్యపై గ్రీస్, టర్కీ సైప్రస్‌లను అమోదయోగ్యమైన తీర్మానాన్ని ఐదు అలీన దేశాలు రూపొందించాయని, బహుశా ఇదే రేపు జనరల్ అసెంబ్లీ ముందు ప్రవేశపెట్టబడుతుందని దౌత్యవర్గాల కథనం.

సైప్రస్ సంక్షోభంపై భద్రతామండలిలో మధ్యవర్తులుగా వ్యవహరించిన భారత్, యుగోస్లావియాలు ఈ ఐదు దేశాలలో ఉన్నాయి ఈ తీర్మానానికి జనరల్ కౌన్సిల్ ఎకగ్రీవ లోద్దేశాలు అభివృద్ధి వచ్చునని దౌత్య వర్గాల అంచనా. "సైప్రస్ సమస్య పరిశీలన నాటోకూటమి పంకుచిత దృక్పథానికి వళ్ళమ దేశాలు పరిమితం చేస్తున్నాయి"ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నేడు విమర్శించింది అని పి.టి.ఐ. తెలిపింది.

జాతీయ జనతా ఫ్రంట్ ఏర్పాటుకు విజ్ఞప్తి

అహమ్మదాబాద్, నవంబరు 16

పార్లమెంటులో జనతాఫ్రంట్ ఫ్లాసను పరిపుష్టంచేసి, కాంగ్రెసుకు ప్రత్యామ్నాయాన్ని కల్పించే నిమిత్తం జాతీయ జనతా ఫ్రంట్ ఏర్పాటుకు పక్షాలు తీసుకోవలసిన ఇక్కడ జరిగిన రాష్ట్రస్థాయి జనతాఫ్రంట్ ఎత్తిమ సదస్సు ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేసింది.

శ్రీ బి. కె. మజుందార్ అధ్యక్షత వహించిన సదస్సు పై మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

సమావేశానికి గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ ప్రారంభోత్సవం చేశారు.

సమావేశంలో శ్రీయుతులు శాంతిభూషణ్, మోహన్‌ధారియా, యస్. యం. జోషీ ప్రసంగించారు ఫ్రంట్ భవిష్యత్ కార్యాచరణపై సమావేశం తీర్మానాన్ని ఆమోదించింది

తూర్పు ప్రాంతంలో బొగ్గు, గ్రాఫైట్ నిక్షేపాలు

జి. ఎస్. ఐ సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 16

మేఘాలయ, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్ మిజోరాం, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా బీహార్ రాజస్థాన్ ప్రాంతాలలో నున్నవి గాయి బొగ్గు, గ్రాఫైట్ డోలమైట్ నిక్షేపాలు విస్తారంగావున్నట్లు భారతభూగర్భ శాస్త్ర సర్వేలో వెల్లడయిందని కేంద్ర గనుల మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి.

మేఘాలయలో 90 కోట్ల టన్నులమన్నవు గాయి నిక్షేపాలు భూగర్భంలో పున్నట్లు పరిశోధనలో తెలిసింది

2 లక్షల టన్నుల జింక్, రాగి, సీసం నిక్షేపాలు మరో 3 కోట్ల టన్నుల బొగ్గు నిక్షేపం లభ్యం కానుందని అంచనా,

అరుణాచల ప్రదేశ్‌లో కోటి 60 లక్షల టన్నుల వాన్ కోకింగ్ బొగ్గు నిక్షేపాలు వున్నాయి.

అలాగే 27½ కోట్ల టన్నుల సున్నపురాయి, 23 వేల టన్నుల గ్రాఫైట్ నిక్షేపాలున్నాయి

1975 76 సంవత్సరంలో భారత భూగర్భశాస్త్ర అన్వేషణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టనున్నది.

ఒరిస్సా, బీహార్, పశ్చిమ బెంగాల్, మేఘాలయ రాష్ట్రాలలో నాన్ ఫెర్రస్ లోహాలకై అన్వేషణ ప్రారంభించనున్నారు.

ప్రస్తుతం హర్యానాలో అన్వేషణ కొనసాగుతోంది.

మధ్యప్రదేశ్ మహారాష్ట్ర, ఒరిస్సా, కర్నాటకలోని బళ్ళారి ఉత్తర కెనరా జిల్లాల్లో మాంగనీసు నిక్షేపాలకై పరిశోధనలను విస్తృతం చేయనున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణం జిల్లాలోను ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాలను భూగర్భశాస్త్ర అధ్యయన బాధ్యతలకై అన్వేషణ ప్రారంభం కానున్నది

కేరళలో గ్రాఫైట్ నిక్షేపాల కోసం, ఆంధ్రప్రదేశ్‌లో అస్బెస్టాస్ నిక్షేపాలకు త్రవ్వకాలు మొదలెట్టారు.

కనుల పండుగగా కళా ప్రదర్శన

విజయవాడలో యువజనోత్సవాల ముగింపు సందర్భంగా

విజయవాడ, నవంబరు 16

విజయవాడలో ప్రధానాధ్యమండలి వివిధ శాఖలు యువజన బృందాలు కళారూపాలతో కనుపండువుగా నేడు జరిపిన కళా ప్రదర్శన వేలాది జనాన్ని ఉర్రూత లూగించింది

భారత కమ్యూనిస్టుపార్టీ 50 వ వార్షికోత్సవం, అక్టోబరు సోవియట్ విప్లవ 58 వ వార్షికోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య పిలుపునందుకొని పట్టణ యువజన సమాఖ్యలధ్వర్యాన 9 10, 11తేదీలు

(మిగతా 2 వ పేజీలో)

బృందావన్ ఎక్స్‌ప్రెస్‌లో టెలిఫోన్ సౌకర్యం

దక్షిణ రైల్వే నిర్ణయం

బెంగుళూరు, నవంబరు 16

మద్రాసు - బృందావన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణీకులకు టెలిఫోన్ సౌకర్యం ఏర్పాటు చేసేందుకు దక్షిణ రైల్వే ప్రతిపాదించింది.

వచ్చే నెల మొదటివారం నుంచి టెలిఫోన్ సౌకర్యం ఏర్పాటుచేస్తారు. రైళ్ళలో టెలిఫోన్ ఏర్పాటుచేయడం భారతీయ ఇదే మొదలు

"నడుస్తున్న రైళ్ళలో టెలిఫోన్ సౌకర్యం నిలబెట్టి గొప్ప పురోగతి అని దక్షిణ రైల్వే మేనేజర్ శ్రీ సాల్దానా నేడిక్కడపత్రికలవారితో అన్నారు.

ప్రయాణీకులు అటు బెంగుళూరులోని వ్యక్తులతో కానీ, ఇటు మద్రాసులోని వ్యక్తులతోకాని రైళ్లోనుంచే సంభాషించ కావచ్చు.

రైల్వేస్టేషన్‌లో టెలివిజన్

నేడే ఉదయం బెంగుళూరు రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకులకు రైళ్ళ రాకపోకలకు సంబంధించిన సమాచారాన్ని అందచేయడానికి క్లోజ్ సర్క్యూట్ టెలివిజన్ ఏర్పాటు చేశారు ఇలాంటివి అన్ని ప్లాట్‌ఫారాలలో ఏర్పాటు చేయడం జరిగిందని దక్షిణ రైల్వే మేనేజర్ శ్రీ వాల్దానా అన్నారు.

కలకత్తా, నవంబరు 16

కాకినాడ, నారాయణగంజ్‌లలో నేటి రాత్రి 11 గంటలకు తిరిగి కర్ఫ్యూ విధించినట్లు బంగ్లాదేశ్ రేడియో తెలిపింది. కర్ఫ్యూ ఆరు గంటలపాటు అమలులో వుంటుంది.

శ్రీ జయప్రకాశ్ ఢిల్లీరాక

న్యూఢిల్లీ, నవంబరు 16

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటి మధ్యాహ్నం మద్రాసు నుండి ఇక్కడకు వచ్చారు.

రాష్ట్రపతి చే ఆర్డినెన్సు జారీ

అంతరంగిక భద్రతా చట్టాన్ని సవరిస్తూ

న్యూఢిల్లీ నవంబరు 16

అంతరంగిక భద్రతా చట్టాన్ని సవరిస్తూ రాష్ట్రపతి నేటితాత్రి ఒక ఆర్డినెన్సు జారీ చేశారు.

ఈ ఆర్డినెన్సు వల్ల జారీచేసిన వారెంట్లు గడువు ముగిసినా లేదా పుటికి, మరో వారెంటు జారీ చేయడానికి అవకాశం ఏర్పడుతుంది.

న్యూఢిల్లీ, నవంబరు 16

జపేరియా (పశ్చిమ జర్మనీ) ముఖ్యమంత్రి డాక్టర్ ఆల్బర్ట్స్ గోపెల్ 9రోజుల పర్యటనకై నిన్నటికిడికి వచ్చారు.

విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేశవ్ సింగ్ ఆయనకు స్వాగతం పలికారు.

పట్టణ తరహా బ్యాంకులవల్ల రైతులకు ప్రయోజనం లేదు

అచరణలో అది రుజువయిందని శ్రీమతి గాంధీ

న్యూఢిల్లీ నవంబరు 16

పట్టణ ప్రాంతం లోహా బ్యాంకులను గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తే రైతులకు మేలు జరుగుతోంగా కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యాయని అనుభవంలో తెలిందని ప్రధాని శ్రీమతి గాంధి అన్నారు.

"10 అంశాల కార్యక్రమం అమలులో బ్యాంకులవాడ్రా" అనే అంశంపై బ్యాంకర్ల సింపోజియంను ఆమె ఒక సందేశం పంపారు గ్రామీణ ప్రాంతాల్లోబ్యాంకింగ్ సాధారణంగా పటిష్టంగా గ్రామీణావసరాలు తీర్చేదిగా ఉండాలి ఇదెలా సాధ్యమవుతుంది? నన్నారాయ రైతులు, చేతివృత్తులవారిని రుణ విముక్తి చేయడం, భూమిలేనివారికిచ్చిన భూముల అభివృద్ధి కట్టుదాటిన విధానం రద్దువంటి ప్రధాన కార్యక్రమాలకు తగిన పరిపక్వత వస్తే ఉన్నప్పుడే అని జయప్రదమవుతాయి అన్నారు.

ద్రవ్యోల్బణంపై పోరాటం ఆర్థిక కార్యక్రమం ఆధారం. ఇందులో బ్యాంకులకు కీలకపాత్ర ఉంది అని చెప్పారు.

బ్యాంకులు పట్టణ ప్రాంతాలలో సంపన్నులనే సేవచేసే దృక్పథంను డి మారాలని రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి ఒక సందేశంలో తెలిపారు. ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం కూడా సందేశం యిచ్చారు,

రాష్ట్రంలో 100 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

రైతులకు మద్దతుధరకై ఆహార కార్పొరేషన్ నిర్ణయం

న్యూఢిల్లి నవంబరు 16

ఆహార ధాన్యాలకు మద్దతు ధర లభించేయడానికిగాను భారత ఆహార కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్‌లో వంద ధాన్యం కొనుగోలు కేంద్రాలు యేర్పాటు చేయడానికి నిర్ణయించింది.

మరో వంద ధాన్యసేకరణ కేంద్రాలు యేర్పాటు జేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 60 గోదాంగ్లను కొనుగోలు కేంద్రాలుగా ప్రకటించడానికి కార్పొరేషన్ నిర్ణయించింది.

ఇప్పటికే 60 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశారు. మిగతావి త్వరలో ఏర్పాటు చేస్తారు.

ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో వందల టూరి డి కొత్త అలవ్యంగా జరుగుతుంది ధాన్యం మార్కెట్‌కు వచ్చే సమయానికి మిగతా కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

ధాన్యసేకరణ ధరకంటే బహిరంగ మార్కెట్ ధర తగ్గిపోతున్నవారికి వ్యక్తిగా కావడంవల్ల ఆహార కార్పొరేషన్ అనేక రాష్ట్రాల్లోకూడా రైతులకు మద్దతు ధర లభించేయడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడానికి నిర్ణయించింది.

ఆహారకార్పొరేషన్ ప్రవేశంవల్ల ధరలు స్థిరంగా వున్నాయని కార్పొరేషన్ పంజాబ్‌లో 285 మండీలు ఏర్పాటు చేసి కొనుగోళ్ళు చారంభించింది

ఇప్పటికి 242 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది కూడా ఉత్తరప్రదేశ్‌లో 183 మండీలు ఏర్పాటుచేసి కొనుగోళ్ళు ప్రారంభించింది,

అలాగే హర్యానాలో 110 మండీలు, రాజస్థాన్‌లో 12 కొనుగోలు కేంద్రాలు మధ్యప్రదేశ్‌లో 156 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది.

తమిళనాడులో 52 కేంద్రాలలో ప్రారంభించి 42 వేల టన్నుల కొనుగోలు చేసింది

మద్దతు ధర లభించేయడానికి ఉద్దేశించిన ఎత్తకం క్రింద కొనుగోలు చేసే ధాన్యానికి రైతులకు నత్వరమే నగదుచెల్లించడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

డి. యం. కె. కు పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి రాజీనామా

పుదుచ్చేరి, నవంబరు 16

పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఓ. హెచ్ వరూక్ డి యం కె ప్రాథమిక సభ్యత్వానికి నేడు రాజీనామా చేశారు

రాజీనామా పత్రాలను డి. యం. కె అధ్యక్షులు శ్రీ కరుణానిధి. ప్రధాన కార్యదర్శి నెడుంచెజియన్‌లకు ఇప్పటికే పంపినవి పత్రికా విలేకరులు సమావేశంలో తెలిపారు.

రాజీనామాకు కారణాలను తెలియ జేయడానికి ఆయన తిరస్కరించారు

1964 లో అయన కాంగ్రెస్ టికెట్‌పై పుదుచ్చేరి శాసనసభకు ఎన్నికయ్యారు. తరువాత శాసనసభ స్పీకర్‌గా ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు 1967 లో ముఖ్యమంత్రి అయ్యారు, సంవత్సరం తరువాత స్థానిక కాంగ్రెస్ నాయకులలో వచ్చిన విభేదాల కారణంగా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి డి యం. కె. లో చేరారు.

సర్దార్ పటేల్ జాతీయ పోలీసు అకాడెమీ

నూతన భవనాలకు నేడే ప్రధానిచే ప్రారంభోత్సవం

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, నవంబరు 16

ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నడిక్కడి సందర్శించబడుతున్న సర్దార్ వల్లభభాయి పటేల్ జాతీయ పోలీసు అకాడెమి రాజేంద్రనగర్ సమీపాన, నగరానికి 16 కి మీ దూరంలో 200 ఎకరాలలో విస్తరించి వుంది

ఈ అకాడెమీ క్యాంపసులో నెలకొల్పిన భవనాలను మూడుకోట్ల రూపాయల అప్పుతో నిర్మించారు.

జాతీయ పోలీసు అకాడెమిని 1948 లో మౌంటుఅబూలో స్థాపించారు. ఇందులో అనేక ప్రాంతాలకు చెందిన ఇండియన్ పోలీసు సర్వీస్ (ఐ. పి. యస్.) ప్రొబేషనరీ అధికారులకు, డి. యస్. పి లకు, సీనియర్ పోలీసు అధికారులకు. సి. బి. ఐ ఎట్ ఇన్ స్పెక్టర్లకు రైల్వే సంగుమువ్వకత్తంది

అనివార్య కారణాలవల్ల యీఅకాడమీని మౌంటు అబూనుండి మార్చు చేయాల్సి వచ్చింది. హైదరాబాదులో వెంకటాల్సే పక్షయంపై చాలా కాలంపాటు చర్చలు కొనసాగాయి. చివరకు యీ సంవత్సరం జనవరిమాసంలో అకాడమీని హైదరాబాదుకు మార్చు చేశారు.

మౌంటు అబూతో పోల్చుకున్నప్పుడు హైదరాబాదు సగటు చాలా పెద్దది. పోలీసు అధికారుల ట్రెయినింగ్‌కు అవసరమైన అన్ని హంగులు యిక్కడి వున్నాయి. అందులో ప్రధానంగా అన్ని హంగులతో కూడిన స్టేటు హోమిసైడ్ లేబొరేటరీ, సెంట్రల్ ఫోరెన్సిక్ లేబొరేటరీలు వున్నాయి.

పట్టణంపై లెక్చర్లు యివ్వడానికి అవసరమయిన గొప్ప ఉపాధ్యాయులు కూడా యిక్కడి అడ్మినిస్ట్రేటివ్ కాలేజీలో లభించే అవకాశంవుంది.

నేరాలు, శాంతి - భద్రతలకు సంబంధించిన విషయాలపై ప్రత్యేక శిక్షణ యివ్వడానికి హైదరాబాదు ప్రత్యేక అవకాశం కల్పించింది.

పట్టణాలలో జరిగే నేరాలు ఈ నగరంలో ఎక్కువగా వుంటాయి.

హైదరాబాదులో యీ అకాడెమీ శాశ్వత తర్వాత శిక్షణ పొందిన ఐ. పి. యస్. ప్రొబేషనరీ అధికారులు 27 వ బ్యాచ్‌చే యీ రోజు ప్రధాని పాసింగ్ అవుట్ పెరేడ్ నిర్వహిస్తారు.

ఈ నెల 11 నుండి 17 వరకు నిర్వహించిన "అకాడెమీ వారం" ఈ రోజుతో ముగుస్తుంది.

విద్రోహులచేతుల్లో బంగ్లాదేశ్

సోవియట్ పత్రిక ఇజ్వెస్తియా స్పష్టీకరణ

మాస్కో, నవంబర్ 16

బంగ్లాదేశ్‌లో అధికారం విద్రోహుల్లు చేతుల్లోకి పోయిందని సోవియట్ పత్రిక 'ఇజ్వెస్తియా' నేడు స్పష్టం చేసింది.

ఈ నెలారంభంలో జరుగుబాటు, పైనిక కుట్రలు విప్లవాలను అవక్రిక కుట్రలారం ప్రకటించింది.

నవంబర్ 6, 7 రాత్రి బంగ్లా పదినలు పెద్ద మలుపు తిరిగాయి ముష్తాక్ అహ్మద్ ప్రభుత్వాన్ని కాల్చివేసిన సీనియర్ అధికారులు, జియావుర్ రహ్మాన్ నాయకత్వాన కొమిల్లా, జెస్సోర్‌లనుండి వచ్చిన పైన్యాలు హత్య చేశాయని పేర్కొంది.

ఢాకా సెంట్రల్ జైల్లో నాయకుల మూకుమ్మడి హత్యలను నిరసించిన మిలిటరీ హార్డ్ లైనుకు సభ్యుల తోడ్పాటు ముష్తాక్ అహ్మద్‌కు లేదని ఇజ్వెస్తియా నూనాన ప్రాయంగా తెలిపింది

కీ॥ శే॥ ముజిబుర్ రహ్మాన్ చే జైళ్ళకు పంపబడిన మతవాదు, ఉగ్రవాదులను మిలాఖత్‌దార్లను అధ్యక్షులు సయీదు ప్రభుత్వం విడుదలచేసింది అధికారదుర్వినియోగం చేసినందుకు అరెస్టయిన ఇద్దరు మంత్రులను కొత్త ప్రభుత్వం వదిలివేసింది వీరిలో సమాచార మంత్రి తాహార్ వచ్చిన దేశాలకు చైనా అనుకూలాలుడని పేర్కొంటుంది.

ప్రగతిశీల శక్తులపై విధ్వంధకాండ కొనసాగుతోంది. ఎన్నికలు జేశారు, పికింగ్ అను

(మిగతా 2 వ పేజీలో)

అపస్మారకంతో క్రికెట్ తప్ప గతాన్నంతా మరచిన క్రీడాకారిణి

చండీఘర్, నవంబరు 16

హర్యానాకు చెందిన అల్‌రౌండి యువ క్రికెట్ క్రీడాకారిణి సుభాష్ శీతలకర్రికి తీవ్రంగా తలనొప్పి వచ్చింది. ఫలితంగా ఆమె క్రికెట్ ఆటను తప్ప గత జీవితాన్నంతా మరిచి పోయింది

వచ్చే జనవరిలో న్యూజిలాండ్‌లో జరుగనున్న వెస్ట్ పోటీలకు సన్నాహంగా ఇక్కడి పాటియాలా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్‌లో ఆమె క్రికెట్ శిక్షణా తరగతులకు హాజరవుతున్నది ఆమె వయస్సు 15 సంవత్సరాలు.

ఈ సంఘటన కొద్దిరోజుల క్రితం జరిగింది. తీవ్రతలతలొచ్చి రావడంతో ఆమె అపస్మారకం పొందింది. కొంత సేపు తర్వాత స్మారకం వచ్చింది. అయితే ఆమెకు క్రికెట్ తప్ప గత జీవితమేమి గుర్తు రావడం లేదు. ఈ క్యాంపు మేనేజరు గా వున్న తన అక్కయ్య కుమారి విజయ్ కులకర్రికి గాని, తన తండ్రిని గాని ఆమె గుర్తించలేకుండావుంది.

డాక్టర్లు చికిత్స చేశారు అయినా ఫలితం లేకపోయింది. కనీసం "వస్తు జ్ఞానమయినా" క్రికెటేతరమా అమె గత జీవితం అంతమైనట్లేనని వారు ప్రకటించారు.

అయితే ఆమె కొద్ది రోజుల తర్వాత ఇల్లులోకి వచ్చి క్రికెట్ కన్నా బాగా క్రికెట్ ఆడటంతో అందరూ ఆశ్చర్యచకితులైనారు. ఆమె ఆటను కొనసాగిస్తుందని భారత మహిళా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. కె కర్మా ప్రకటించారు.

సుభాష్ జి. టి. ఐ విలేకరితో మాట్లాడుతూ, తనకు క్రికెట్, యూనివర్శిటీ కోచ్ నిర్వహించిన బంతిని కొట్టే విధానం తప్ప ఏమీ గుర్తు రావడం లేదని అన్నారు.

"క్రికెట్ ఆడేటప్పుడు తప్ప తనకు కొత్త ప్రపంచంలోకి వచ్చినట్లు వుంటున్నది" అని ఆమె నిస్పృహతో అన్నారు

అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీకి ఆమెను పూనా విశ్వవిద్యాలయ జట్టుకు వైస్-కెప్టెన్‌గా ఇది వరకే ప్రకటించి వున్నారు.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

సంచార పుస్తక ప్రదర్శన

ఖమ్మం జిల్లా

నవంబరు		డిశంబరు :	
21, 22 23 తేదీలు	మధిర ప్రాంతం	1 ..	భద్రాచలం
24, 25 తేదీలు	సత్తుపల్లి అశ్వారావుపేట	2 ..	తూనికపరం
26 ..	ఖమ్మం-పైరారోడ్	3 ..	చర్ల
27 ..	ఎల్లెందురోడ్	4 ..	బూర్గంపాడు
28	తిరుమలాయిపాలెంరోడ్	5 ..	మనుగూరు
29 ..	కొండపల్లిరోడ్	6 ..	పాల్వంచ ప్రాంతం
30 ..	బస్సుం పట్టణం	7, 8 ..	కొత్తగూడెం
		9, 10 ..	ఎల్లెందు

పై ప్రాంతాలలోని పార్టీ కార్యదర్శులు, యితర ముఖ్య కార్యకర్తలు ఆనాడు ఏ ప్రాంతంలో వుండి, పుస్తకాలయిన సాహిత్యం విడుదలకు దాన్ నిర్వహించితో సహకరించవలసిందిగా కోరుతున్నాం. —మేనేజరు

స్వర్గం నరకం తారలు

హైదరాబాద్ వాస్తవ్యులు. లేదర్ ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్‌లో ఉద్యోగం నిర్వహిస్తూండేవారు. సినిమాలో ప్రవేశింపకముందు మంచి నాటక అనుభవం అభిలాషవున్నవ్యక్తి. నిండయిన విగ్రహం, మంచి హావభావప్రకటనగల రంగస్థల నటులు ఈ చిత్రంలో ఈశ్వరరావు పాత్ర ఒక ఉన్నతమైనది - ఆదర్శమైనది.

ఈశ్వర రావు

శ్రీపతి నారాయణబాబు

శ్రీలక్ష్మీనరసింహ ఫిల్మ్స్

రఘురామ(శ

విశాలాంధ్ర

1975 నవంబరు 17 సోమవారం

యూదు జాత్యహంకారం

యూదు జాత్యహంకారం జాతి వివక్షతతో సమానమైనదని నేరమోపాని మొన్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం ఆమోదించిన తీర్మానం అటు అమెరికా సామ్రాజ్యవాదులకు ఇటు వారి ఆజ్ఞానుసారం ప్రవర్తించే ఇజ్రాయిల్ పాలకులకు కడుపుమంటలు కలిగించింది. అధ్యక్షుడు మహాశయుడు ఫోర్డ్, విదేశాంగమంత్రి కిసింజర్ నుండి క్రిందిస్థాయి వరకు ఎంతో మంది ఆగ్రహోదగ్రులయ్యారు. ఐ రా స.ను సాయం నిలివివేయాలని కోందరంటే, అసలు ఆ సంస్థనుండి ఉపసంహరించుకోవాలని మరికొందరు చిందులు వేశారు.

నానాజనాన్ని, కమ్యూనిజాన్ని విస్తరించడానికి ఉపయోగించడానికి సోవియట్ యూనియన్ వినియోగించుకొంటున్నదని కిసింజర్ అసందర్భ ప్రలాపాలు పలికితే ఐ రా. స. లోని అమెరికా ఇజ్రాయిల్ ప్రతినిధులు యీ తీర్మానం ఒక భూతమనీ దీనిని ప్రపంచం మీదికి ఎదలివేశారని నానామాటలు అన్నారు.

జనరల్ అసెంబ్లీ 72-32 ఓట్లతో ఆమోదించిన తీర్మానం స్పష్టీకరించినట్లు యూదు జాత్యహంకారం ఒక విధమైన జాతి వివక్షతతో కూడిన దురహంకారం. ఇది చరిత్ర స్పష్టీకరిస్తున్న సత్యం. నిజాన్ని గుర్తించాలి గాని నాలిక వీకేసుకుంటే లాభం లేదని అమెరికా నాయకులు ఇజ్రాయిల్ సైనికవాదులు అర్థం చేసుకోవాలి.

అధికసంఖ్యాక వర్గాలపై స్వారిచేస్తూ వారిని అన్నివిధాలా అణచివేస్తున్న దక్షిణాఫ్రికాలోని, అలాగే రోడీషియాలోని శ్వేత జాతి అల్ప సంఖ్యాక అహంకారులకు యీ యూదు మత దురహంకారులకు యేమిటి తేడా?

యెమెన్, సిరియా, పాలస్తీనాలలో శతాబ్దాలుగా శాంతియుతంగా అన్యోన్యంగా జీవించేఅరబ్‌లను, యూదులను చీల్చిన సామ్రాజ్యవాదుల ఆటలో పాచికలుగా ఉపయోగపడుతున్న దెవరు? ప్రపంచపటంలో పాలస్తీనా అన్న ప్రాంతాన్ని రూపుమాపి ఇజ్రాయిల్ రాజ్యస్థాపన గావించిందెవరు? అభివృద్ధి నిరోధకమైన, ప్రజాతంత్ర వ్యతిరేకమైన యూదు మతతత్వాన్ని తమరాజకీయ కార్యక్రమంగా స్వీకరించి పాలస్తీనా యూదుప్రజల చారిత్రక మాతృగడ్డలని అధికసంఖ్యాక అరబ్‌లను నిలువనీడలేకుండా చేసిందెవరు? పాలస్తీనా అరబ్‌లపై అమానుషమైన మారణకాండను జరిపి మొత్తం 20 లక్షల మందిని నిలువు నీడలేకుండా దారిద్ర్యానికి గురిచేసిన దుర్మార్గులెవరు? కడుపు చేత బట్టుకుని కాందిశీకులుగా వెళ్ళిన పాలస్తీనా అరబ్‌లసంపదను అనుభవిస్తూ వారి ఎంగిలి కూటికి ఆశపడిన పరమ నీచులెవరు? ప్రతి సంవత్సరం అధికమౌతున్న అరలక్ష మంది అరబ్‌ల జీవితాలపై పైశాచికంగా ఆటలు ఆడుకొంటున్న దెవరు?

ఒక్క మాటలో చెప్పాలంటే అరబ్‌జాతిని సమూలంగా నాశనంచేయడానికి అమెరికా సామ్రాజ్యవాదుల అండదండలతో విర్రవీగేది యూదు దురహంకారాలు కాదా! ఈ ఘోరాలన్నింటిని యేమనాలి? ఇంతకంటే పరమ నికృష్టమైన జాతి వివక్షతా విధానం వుంటుందా? పశ్చిమాసియాను యుద్ధ జ్వాలల అగ్నిగుండంగా దిగజారిందెవరు?

ఈ ప్రశ్నలను ఆలోచనతో విజ్ఞతతో వాస్తవ దృష్టితో ఐ రా స. చేసిన తీర్మానమే సమాధానం. అమెరికా నాయకుల ఆక్రోశం గంగవెర్రులతో పనిలేదు. వారన్నట్లు ఐ. రా. స ప్రతిష్టను గంగపాలైయడం కాదు. అంతర్జాతీయ వేదిక అయిన ఐక్యరాజ్యసమితి కీర్తి ప్రతిష్ఠలను యింకా యినుమడింపచేసింది. ఇందులో సందేహం లేదు.

ప్రాక్పశ్చిమ దేశాల మధ్య వారది సరోజిని నాయుడు

సరోజిని నాయుడు తీరికాస్థ తురిమారినట్లయితే ఆమెలో ఎన్నో ప్రతిభా విశేషాలు నిక్షిప్తమైవున్నట్టు తెలుస్తుంది. ఒకటేమిటంటే ఆమె జీవితం శక్తిసంపన్నమైనదనవచ్చు. రెండో విషయమేమిటంటే, సాంస్కృతిక రాజకీయ జీవితాలలో ఆమె గడిపిన పాత్రంతా జీవితం పైకెత్తుతున్నదై నడుచుకుంటుంది. ఆమె ఏవరికి తంపెడే. అందులో ఒక ప్రత్యేకత పరిమితి కనిపిస్తుంది. ఆమె ఒక తల్లుతల్లో అంగే కాదు. ప్రపంచానికే చల్లని సలిలధారవలె రాజకీయాన్ని చల్లపరుస్తూ మా వంటి సైకిస్టులలో ప్రపంచాన్ని కల్పించిన కవుక ఆమెను గురించి మాట్లాడాలంటే ఎవరికైనా కొంత కష్టమే అనిపిస్తుంది. అయితే ఆమె అన్నగొప్పదని అందరూ గుర్తించిన వనయినే. ఆమె ఇప్పుడు మనలో లేదు.

ఎన్నో సంవత్సరాలవరకు మనం ఆమెను స్మరిస్తూ తెచ్చుకొంటాం. అయితే మన తమ వారాంతరం వారాన్ని, ఆమెతో సన్నిహితంగా ఉండినారు కాన, ఆమె వ్యక్తిత్వాన్ని పూర్తిగా గుర్తించలేకపోవచ్చు. ఎందుకంటే ఆమె గొప్పతనాన్ని ప్రతిభా విశేషాలను మాటల్లో చెప్పాలంటే కష్టం. ఆమె పాలకురాలేనా పాటుపడింది ఏ విధంగా పనిచేయాలో ఆమెకు స్పష్టంగా తెలుసు ఇది ఆమెలో వున్న గొప్ప శేషం. మహా కావ్యాలకొరకు ఏ విధంగా జ్యాంగం చెయ్యాలో ఆమెకు తెలుసు ఎలా హాయిగా చెయ్యాలో కూడా ఆమెకు తెలుసు. ఇది ఆమెలో ఏహాజంగావున్న గుణం. కష్టపడి తెచ్చుకొన్న లక్షణంకాదు, కష్టపడిల్చినవచ్చిన నైపుణ్యం ఆమెకు జన్మగానే కిష్టపడింది ఇందులో కూడా సహజత్వం వుంది అందువల్ల కష్ట పడడం కూడా ఆమెకు చాలా మక్కువైన విషయంగా కనిపిస్తుంది. ఈ విధంగా మన పోరాటాన్ని ఆమె ఉన్నతస్థాయికి తీసుకొని వచ్చింది మరొకరైతే, ఆ విధంగా చేయలేని నేనడాస్తున్నాను

ఆమెలో ఎన్నో సుగుణాలు యిమిడి

ఉన్నవి. ఆ [illegible] బాలాకు దిగజారిపోవచ్చు. మన జాతి యోధ్యమానికి పునాదులకు మూల కారణమయిన మహాదాశయాలను మరచి పోవచ్చుకూడా. ఇవన్నీ వాస్తవానికి నిజమే. ఆమె గొప్ప జాతీయ నాయకురాలైనప్పటికీ, ఆమె జాతీయంగా అంతర్జాతీయ నాయకురాలే. ఆమె ఎక్కడికెళ్ళినా అందరూ ఆమెను ఆ కళ్ళతో గుర్తించారు. ముఖ్యంగా నేటి [illegible]

ప్రపంచ సంస్కృతికి ఆమెగొప్ప సంస్కృతికి ప్రతీకలందింది ఆమెలో ప్రాచ్యసంస్కృతి అలా చేరి వున్నాయి కనుకనే ఆమె గొప్ప జాతీయ నాయకురాలైనప్పటికీ, ఆమె జాతీయంగా అంతర్జాతీయ నాయకురాలయింది. ఆమె ఎక్కడికెళ్ళినా అందరూ ఆమెను ఆ కళ్ళతో గుర్తించారు. ముఖ్యంగా నేటి [illegible]

మనం ఇప్పటికి సుభాషణం ప్రసాదించిన డాక్టర్ మనం స్వాతంత్ర్యాన్ని కొనుక్కొని సుఖజీవితమందే నమిదీ, కాబట్టి మైనటివి, రసాత్మకమైనవి, సైన్సుమైనవి మన పాలనలగలిగాక అలాంటివి సుఖపడతాయని మనం భావించగలిగాం. అలాంటివి సుఖపడతాయని మనం భావించలేదు. అలాంటి జీవితంలో ఉత్తేజం పుంజుకుని అభివృద్ధిచెందుతుంది. ఇక్కడ మనం ఎలా ఆలోచించాలి? ఎలా ప్రవర్తించాలి? అనేదానికి ఆమె ఒక ఉదాహరణ. ఆమె జీవితం చదివితే దిగ్భ్రాంతి కలుగుతుంది. ఆమె జీవితం చదివితే ఎలా ప్రవర్తించాలి? అనేదానికి ఆమె ఒక ఉదాహరణ. ఆమె గత పదేండ్ల అనగా మన గత పదేండ్ల అనగా భవం తెలుపుతున్నది నేటి ప్రపంచంలో ఎవ్వరం అనుమానం, భయం పర్యావరణ వ్యాపించివున్నాయి. వీటికి మనం ఎలా అధిగమించగలం? నైతిక బలంద్వారానే ఇలాంటివి అధిగమించగలం మనం బ్రతుకుతున్నాము. మన జాతి ఎలా మనకు ఇలాంటి మార్గాలు చూపించాడు. రెండో మార్గం ఏమిటంటే, రాజకీయ దృష్టితో, రసాత్మక దృష్టితో, మానవతా దృష్టితో, మరో క్షణం గుణాలలో యిలాంటి పరిస్థితి నుంచి తప్పించుకోగలుగుతాము సరోజినాయిడు భారతదేశ వాసులకు, ఇతరులకు యిలాంటి మానవతా దృక్పథాన్ని లోపించింది.

భారతదేశ సమైక్యతకు అమె కృషి చేసినట్లు మరొకరు కృషి చేయలేదు కాంస్య, జాతీయ సమైక్యతకు, దేశ భౌగోళిక సమైక్యతకు అమె అవిరళ కృషి చేసింది. ఇది అమె చేయగలిగి వుండింది అమె జీవిత పరిమితులే ఇది. మనం సంపదలకు తత్వాలకు గురి అయినప్పుడు, మనం గుర్తించుకోవలసిన విషయం ఏమంటే, సంకుచిత బుద్ధి నుంచి ఎప్పుడు గొప్పతనం రాదు. వ్యక్తి నిష్ఠయంలో మాదిరిగానే, విశాల దృక్పథం వల్లనే దేశం గొప్పది అవుతుంది అని మనం తెలుసుకోవాలి. మన దేశ సాంస్కృతిక వారసత్వం ఎలాంటిదో అమె వివరించి చెప్పింది పక్షిపు దేశాలలో ఉన్న గొప్పతనాన్ని గురించి భారతదేశానికి అమె తెలియజేసింది అలాగే దాదాపు సంఖ్యా దేశం మంత గొప్పదో అమె భారత దేశంలోని యిలా ప్రాంతాల వారికి తెలిపింది అమె ఆదర్శవంతమైన రాయబారి వంటిది. ప్రాచ్యానికి పశ్చిమ దేశాలకు భారత దేశంలో వివిధ ప్రాంతాలకు వర్గాలకు మధ్య వారధివలె వుండింది. ఇటువంటి వ్యక్తి యిప్పుడు లేనే, ఇకముందు కానీ మరొక రకం వుండకపోని మన భారిస్తున్నాను అని ప్రస్తుతం ఎంతమంది గొప్ప వుపయోగాలు తీర్చి వుండవచ్చు భారతదేశం రాజకీయంగా ఎంతమంది గొప్ప వుపయోగాలు తీర్చి వుండవచ్చు భారతదేశం రాజకీయంగా ఎంతమంది గొప్ప వుపయోగాలు తీర్చి వుండవచ్చు భారతదేశం రాజకీయంగా ఎంతమంది గొప్ప వుపయోగాలు తీర్చి వుండవచ్చు

గోల్డన్ థ్రెషోల్డ్

సరోజిని తన వివాహం తర్వాత బాలా ఎలుపైన "గోల్డన్ థ్రెషోల్డ్" అనే భవనాన్ని తమ నివాసంగా చేసుకొని తరచూ సవరణతమైన ప్రయాసలకోసం చేసిన ప్రయత్నాల తర్వాత యాక్సిడెంటు చేసి పేరిచ్చు కుంది. ఇక్కడ ఆమెతల్లో ఉన్నది, సర్వాంతి లక్షించేవి ఆమె ఆర్థరు భర్త. మేజర్ గోవిందరాజులు నాయుడుగారు యిక్కడే వుండేవారు అనేవి పక్షిణ దారి అయ భాషల్లో సంప్రదాయ సిద్ధంగా ఉన్న మందిరగా ఏ యీ యింట్లో కూడా ముందు వరంశాలో బూగుబుయ్యాల పూలుతూ వుండేది. కొకిలల కలకూజితాలు, ఎంజరాలాలలో వింతపక్షుల కిలకిలా రావాలతో భవనం మారు మ్రోగుతుండేది.

ఆ యిల్లంటే సరోజినికి చాలా యిష్టం 1935లో ఆమె కాంగ్రెసు అధ్యక్షురాలు కావడానికి ముందు జవహర్‌లాల్‌నెహ్రూను అమె కేశ ప్రాస్తూ "కాళ్ళు చాచి రాజదం ఉటిపడుతూ కూర్చున్న గోల్డన్ థ్రెషోల్డ్‌నీ, నీకోసమేనో పెంచుతున్నకాలం మ్యా నేను స్వయంగా అలంకరించుకున్న కుర్చీలో కూర్చొని గోల్డన్ థ్రెషోల్డ్‌నుండి యీ ఉత్తరం వ్రాస్తున్నాను." తెనాలిలో, యితర ఎన్నిలు తమ కంటాల నెత్తి మధురగానం చేస్తున్నాయి ఎర్రని గుల్మోహర్, సింధూ వర్ణం గులాబీపూలు యావ్వరంతో తొడికికలలుడు తున్నాయి ఆహా! యేమి యీ ప్రేమమయం, సుందర ప్రపంచం!" అని తన గృహాన్ని వర్ణించింది.

కనికిలలు, ప్రపంగాలలోను వర్ణించినట్లుగా అమెగారి మాదిరిగా స్వేచ్ఛాజీవితం ఇష్టపడిచ్చినవారు యిష్టపడిచ్చినవారిగా తిరిగే స్వేచ్ఛకలిగి యున్నప్పటికీ హైదరాబాదులో ఉన్నప్పుడు కవితలలో వర్ణించినట్లుగా అమె తమ ప్రాణ్య వైభవ దివ్యగృహ ప్రపంచంలోనే నివసించేది హైదరాబాదు ప్రాంతం చాలా సుందరమైనది స్వర్గమైన పరిసరాలతో జాతి వర్ణ స్త్రీలు తమ సుస్థితమైన అందతందాలతో సరోజిని కళ్ళకు మిరుమిట్లు గొల్పేవారు

తళతళ మెరిసే దుస్తులతో గోరింటాకులతో అలంకరించుకున్న చేతులలో పాన్ దబ్బాలతో తమ గృహాలలో పర్దాచాటు లందులలో వారు సమావేశమయ్యేవారు.

మిలమిల మెరిసే కన్నులతో, ధగధగలాడే వజ్రపు రూపాలతో, సువాసనాభరితాలయిన పండిన గడిలో కదిలాడేవారు. అలాంటి ఆ వైభవం అందరందాలు నెరవు లేవు. అలా మరొక తిరిగి రావు కాలగర్భంలో కలిసిపోయాయి సరోజినినాయుడువంటి మహిళలు మహిళల స్వాతంత్ర్యానికి పోరాడి గెల్చినందుకు కృతజ్ఞతలు తెల్పినప్పటికీ, ఆమె తరచుగా తిరిగిన అనాటి ప్రపంచం మళ్ళీ చూడలేము. నిరుపయోగమైన దాని ఉనికిని, జడత్వాన్ని ఆమె గుర్తించగలిగి వుండేది.

ఆమె ప్రగాఢంగా ప్రేమించి, అభిమానించిన యింటిని విడిచి తెల్లగోలను, రాజకీయ శిక్షణాలలను, సభలలను, ఉద్యమ దిశాక్రమణలలోను ఎలా తిరిగేదా అని ఆశ్చర్యం కలుగుతుంది సరోజిని ఒకసారి పండిత జవహర్‌లాల్‌నెహ్రూను యీ విధంగా వ్రాశారు.

"మీరు హైదరాబాదు సందర్శిస్తే నిజమైన సంతోషాన్ని పొందుతారని నేను ఆశిస్తున్నాను. మీర్ ఆలం చెరువులో పడవ విహారం, సగరయుద్యాన తిరుగుతూ దాంతదేశపు విలిన్న సంస్కృతుల సందర్శన, గోల్డన్ థ్రెషోల్డ్‌లో విహారం నాలుగు తరాల వరకు అప్పట్లోదాన్ని కలగిస్తుందనడంలో సందేహంలేదు మీరు కూడా సమ్మేళనే, మక్కడే వచ్చివుండకూడదు? ఇటువంటి దివ్యస్ఫూర్తిగల ప్రదేశంలో సరోజిని ఏకోరి విహారం ఏర్పరచుకున్నది ఈ మహోన్నత భాగ్య శిఖరం నుండి దిగివచ్చి రాజకీయ సమరంలోను, స్వాతంత్ర్య పోరాటంలోను ఆమె పాల్గొన్నారు.

[పద్మినీసేన్‌గుప్తా రచించిన "సరోజిని నాయుడు"లో]

ఆదర్శప్రాయంగా నిలిచిన గుంటూరు జిల్లా రైతు ఉద్యమం

రైతు సంఘ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ దాసరి నాగభూషణరావు ప్రశంస

గుంటూరు నవంబర్ 16

రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి గుంటూరుజిల్లా రైతులపోరాటాన్ని పోలినట్లు, కృషి ఆదర్శవాదుడైనవారు ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావు అన్నారు.

కొత్తపేట మల్లయ్యలింగం భవనంలో గత సాయంత్రం రైతు సంఘ కార్యాలయానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు

నిరాడంబరస్థలిలోనున్న, రైతు ఉద్యమం గత ఆయిదు, ఆరు సంవత్సరాలుగా పు. జరుగుతున్నదని శ్రీ దాసరి తెలిపారు.

గుంటూరుజిల్లా రైతు సంఘం సాగిస్తున్న పోరాటం, కోస్తా జిల్లాలలో రైతు సంఘ ఉద్యమానికి ఉత్తేజాన్ని కలుగజేసిందని ఆయన అన్నారు.

జిల్లా రైతుసంఘం విభిన్న సమస్యలపై జరిపిన వ్యవస్థీకరణ జిల్లాలో అనేక ప్రాంతాలలో కమ్యూనిస్టుపార్టీ తన కార్యక్రమాలను విస్తరించి చేయడానికి అవకాశం ఏర్పడిందని అన్నారు వ్రత్తి ఉత్పత్తిదార్ల సమస్యలు యితర అనేక సమస్యలను తీసుకొని మధ్య తరగతి రైతులను కూడా సమీకరించడానికి జిల్లా రైతుసంఘం కృషిన కృషి వార్త ప్రతిష్ఠను ఇనుమడింపచేసే దని అన్నారు

ఎపి టి యుసి ఉపాధ్యక్షులు శ్రీ కనపర్తి నాగయ్య సందేశంయిస్తూ పేద రైతాంగం వ్యవసాయ కార్మికుల మధ్య ఐక్యతను పెంపొందించి చేయడానికి రైతు సంఘం కార్యకర్తలు కృషిచేయాలని అన్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వల్లూరి గంగాధరరావు మాట్లాడుతూ వత్తి, మిర్చి రైతుల సమస్యలపై జిల్లా రైతుసంఘం తీసుకున్న కార్యక్రమం గురించి వ్యాసికంగా రైతు ఉద్యమాన్ని ఉత్తేజ పరచటానికి తోడ్పడిందని అన్నారు.

జిల్లాలో రైతు సంఘాన్ని మరింత పటిష్టంగా చేయటానికి కృషి చేయాలని, అందుకు అవసరమైన సహకారాన్ని కమ్యూనిస్టుపార్టీ అందజేయగలదని తన సందేశంలో శ్రీ గంగాధరరావు తెలిపారు.

సమావేశానికి అధ్యక్షతవహించిన జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ మందపాటి నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం మీద ఎన్ని సమస్యలైతే వున్నాయో అన్ని సమస్యలు మన జిల్లాలో వున్నాయి, ఈ సమస్యలన్నింటిపైన రైతు సంఘం ఏమి చేస్తున్నదని అన్నారు. పేద, మధ్య తరగతి రైతులను రైతు సంఘం నాయకత్వాన సమీకరించి, రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి రైతు సంఘం కృషి చేస్తున్నదని అన్నారు. రైతుసంఘం కార్యక్రమాలలో పార్టీయేతర రైతులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. రైతుసంఘం నిధుల సేకరణకు శాలాకా స్థాయిలో రైతుసంఘాలు ఏర్పాటుకు కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటు యివ్వాలని శ్రీ నాగిరెడ్డి కోరారు.

జిల్లారైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వానిరెడ్డి మల్లికార్జునరావు స్వాగతం పలికారు. వక్తలను వేదికపైకి ఆహ్వానించారు.

ప్రదర్శన

(1వ పేజీ తరువాయి)

కళాకారులు యానాం 13 నుండి నెలిటికరకు నిర్వహించిన విజయవాడ విద్యార్థి యువజనోద్యమాల ముగింపు సందర్భంగా యీ కళా ప్రదర్శన జరిగింది.

ప్రదర్శనను ఎన్టీఆర్ యువజన సమాఖ్య, ప్రజా నాట్యమండలి ముఖ్యులు వాయుకల్యాణం విహారావు ప్రదర్శన అగ్రదానగా, కమ్యూనిస్టుపార్టీ, యువజనసమాఖ్యవతాకాలు. వాటి వెనుక ఎన్టీఆర్ యువజనోత్సవాలు ఎర్రటి బ్యానర్లుంటే వెంటనే 1 2వార్డుల పాటల బృందం ముదుగుండ యువజన సమాఖ్య పతాకాల బృందం నడిచింది.

ప్రదర్శన చిన్న హార్బర్రుసుండి బస్టేరు రాయరి హోటల్, గణపతిరావు రోడ్డు, లెనిన్‌భవన్, సామారంగ్‌పేట్ మీదుగా కంకరి కెడ్, మారుతి సినిమా, సేషన్‌రోడ్డు, వెంకటేశ్వరపేటలు మీదుగా 9 10, 11 వార్డుల యువజన సమాఖ్య కార్యాలయం ఎదుట సభాస్థలికి చేరింది.

కళాకారుల గానంతుండి విప్లవ గీతాలు, యువకులు నినాదాలు జనాన్ని ఉత్తేజపరచాయి. దిక్కులు పిక్కటిల్లే చేతాలు, రకరకాల కళా ప్రదర్శనలు జన సమూహాన్ని మంత్రముగ్ధుల్ని చేశాయి మేడలు మిద్దెలమీదనుండి జనం మహోత్సాహంతో పూలజల్లు కురిపించారు

తిరునాళ్ళ చూపవచ్చినట్లు ఎక్కడెక్కడ వాడవాళ్ళు చేరి, చుట్టుపక్కలనుండి ఇంకలో ఇంటిలిద్దితో ఎందరోలల్లలు చూడాలనటం కళాకారులను మరింత ఉత్సాహపరచింది.

ఒక్కొక్క కళా ప్రదర్శనచుట్టు వందల జనం గుమిగూడారు ఆనందోత్సాహాలతో మైమరచి ప్రదర్శనలు తిలకించారు.

నెత్తిగడ్డిమోపులు, చేతుల్లోకొడవళ్ళతో యువతులు, గుత్తులతో యువకులు, రైతు నాయకత్వంలో ఘాస్వామిని చుట్టముట్టి చేసే 3 వ వార్డు ప్రజా నాట్యమండలి కళా కార్మిక విద్యాలయం) "సుత్తీ కొడవలి నృత్యం". జనాన్ని ఒళ్ళు ఉత్తేజ పరుస్తుంటే, తెల్లదొర్కాలు తలకు ఎర్రగుడ్డలు కట్టిన కుర్రాళ్ళు బొమ్మల గొమ్ము తొడిగిన ఆడపిల్లలు కండకురులతోతో కదిలుతోక్కుతున్న 6 వ వార్డు ప్రజా నాట్యమండలి 'ఇనాని నృత్యం' మరో ప్రక్క ప్రేక్షకుల్ని వుర్రూతలూగిస్తుంటే, ఇద్దరిద్దరుగా కర్రలు కలుపుతూ మధ్య మధ్య పూర్వామి రొడిని, కిరాయి గూండాలను, యువజన కార్మిక వాయువులు ప్రతిపట్టిస్తున్న 'కార్మిక పురం యువజన వ్యాయామాల బృందం' సాహస జనాన్ని అతికాదికంగా ఆకర్షించింది. ఇంకా యువజన సమాఖ్య పతాకం రంగుల దుస్తులతో, ప్రజా నాట్యమండలి గుర్తులు దరించిన 3 వ వార్డు ప్రజా నాట్యమండలి కోలాట బృందం, ఎర్రటి దుస్తులు దరించి దివ్యలు వాయిస్తూ నృత్యం చేసే అజయ్ ఘోష్ కళా బృందం "దివ్యల నృత్యం", పాటలు పాడుతూ కోలాటం చేస్తున్న 9 వ వార్డు ప్రజా నాట్యమండలి కార్మికుల కోలాట బృందం: భూపాదుల యూనిఫాంతో గజ్జెలు కట్టి తప్పెట్లు కొడుతూ పీఠాంపురం తప్పెటగుండ్లు, ప్రదర నలో వాల్గొన్నాయి. "పేద్రో" వేషంతో జనంలోకిపోయి, లారీ ఎక్కి 9 వ వార్డు కళాకారుడు వెంకటేశ్వర రావు ఎందర్నో ఆకర్షించాడు.

యువజన సమాఖ్య పలంటిట్లు కళా ప్రదర్శనలను క్రమశిక్షణగా నిర్వహించేందుకు వీలుగా ప్రదర్శన యావత్తూ నడ్డ వేక్షించారు.

అనంతరం 9. 10, 11 వార్డుల యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కనపర్తి లక్ష్మణరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది

బంగ్లాదేశ్

(1వ పేజీ తరువాయి)

కూలీకార్మికులు యథేచ్ఛగా తిరుగాడుతున్నాయి. నిర్బంధ వైన్యం అయ్యిదాటి పోతోంది. అందుకే ఢాకాలో కర్ఫ్యూ విధించారు అని ఉజ్బెక్విస్తాన్ పేర్కొంది

ప్రముఖ ఎత్రిక "బంగ్లాదేశ్ ప్రెస్సు" బంగ్లాస్నేహ పేరాలపై నిందా ప్రచారం సాగిస్తోంది ఈ పత్రిక సంపాదకుడు ఇ ఖాన్ ఈయన మాజీయిస్టు భావాలతో పెట్టబడిపోయ అని వెల్లడించింది.

బంగ్లాదేశ్‌లో ఇటీవల తీవ్ర పరిణామాలన్నీ ఇజ్బెస్తీస్థాన్ యింత పరంగా వ్యాఖ్యానించడం ఇదే ప్రథమం.

విద్యార్థులకు హిందీసాహిత్యపుస్తకాల సరఫరా

కేంద్ర పథకం

న్యూఢిల్లీ నవంబరు 16

20 అంశాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు హిందీ సాహిత్య పుస్తకాల సరఫరా చేయడానికి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నేషనల్ హిందీ ట్రస్టు ఒక పథకాన్ని రూపొందించింది.

ఈ పథకం మేరకు యూనివర్సిటీల్లోను, కాలేజీల్లోను ప్రదర్శనలు ఏర్పాటు చేసి విద్యార్థులకు పుస్తకాలు సరఫరా చేస్తారు

ఇలాటి ప్రదర్శనను విన్న ఢిల్లీ యూనివర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేశారు. యు. జి. సి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ సతీష్ చంద్ర ప్రదర్శనను ప్రారంభోత్సవం చేశారు

కేరళలో పూర్తిగా మహిళా పరిశ్రమలు

న్యూఢిల్లీ, నవంబరు 16

కేవలం మహిళా కార్మికులతో నిండిపోయిన పరిశ్రమలే ఏర్పాటు చేసిన మొదటి మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక సహాయం ఇచ్చే కార్యక్రమాన్ని కేరళ ప్రభుత్వం ప్రారంభించింది.

ఈ పథకం బాగా పరిణామం పొందుతున్నట్లు కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ టి. వి. థామస్ యు. ఎన్. ఐ. కి యిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

ఈ పథకం క్రింద అన్నదే రెండు యూనిట్లు ఒకటి తిరువనంతపురంవద్ద రెండవది కొట్టాయంవద్ద ఏర్పాటుచేస్తున్నాయి. ఇందులో ఒకటి ఎలక్ట్రానిక్ వస్తువులు తయారుచేస్తుండగా, రెండవది దుస్తులు తయారుచేస్తున్నది

మరో మూడు మహిళా పరిశ్రమలు త్వరలో అతిత్వరలో, ఇరొకటి ఎర్నాకుళం వద్ద ప్రారంభం కానున్నాయని శ్రీ థామస్ చెప్పారు. ఇతర జిల్లాల్లోని మహిళలుకూడా పరిశ్రమల స్థాపనకు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని ఆయన చెప్పారు.

రానున్న 4 సంవత్సరాలలో ప్రతి పంచాయతీ ప్రాంతాలలో ఒకటి చొప్పున మొత్తం చిన్న పారిశ్రామిక వాటికలను ఏర్పాటుచేయాలన్న అచ్యుతమేనన్ ప్రభుత్వ ముమ్మర పారిశ్రామికీకరణ కార్యక్రమం మంచి ఉత్సాహాన్ని కలుగజేసిందని ఇది సూచిస్తున్నదని శ్రీ థామస్ అన్నారు.

ప్రతి పారిశ్రామికవాటికలో 10 పరిశ్రమలు, ఒక్కొక్కదానిలో 10 మంది ఉద్యోగులు ఈ పథకం లక్ష్యం.

